క్రీడాకారులను అభినందించిన కలెక్టర్

క్రీడాకారులను అభినందిస్తున్న కలెక్టర్ బదావత్ సంతోష్

నస్పూర్, మే 31 : 25 నుంచి 28వ తేదీరకు వరకు మలేషియాలో జరిగిన అంతర్జాతీయస్థాయి శిలంబం ఓపెన్ చాంపియన్‌షిప్‌లో జిల్లా క్రీడాకారులు పులిశెట్టి శృతి, దొంతుల వర్ష బంగారు, వెండి పతకాలు సాధించారు. కాగా, వారిని శుక్రవారం మంచిర్యాల కలెక్టర్ బదావత్ సంతోష్ అభినందించారు. జిల్లాకు పేరు తేవడం గర్వంగా ఉందని, ముమ్ముందు మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శిలంబం రాష్ట్ర కార్యదర్శి కనర్తి రమేశ్, జిల్లా అధికారుల పర్యవేక్షకులు వెంకటేశ్వర్ రావు, డీవైఎస్‌వో రాజ్‌వీర్, ఈడీ దుర్గా ప్రసాద్, వెంకటేశ్ పాల్గొన్నారు.

ఘనంగా సిద్ధి దవాఖాన వార్షికోత్సవం

కేక్ కట్ చేస్తున్న సిద్ధి దవాఖాన నిర్వాహకులు

మంచిర్యాల ఏసీసీ, మే 31 : మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ప్రముఖ సిద్ధి స్కిన్ అండ్ ఈఎన్టీ దవాఖా మొదటి వార్షికోత్సవాన్ని నిర్వాహకులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎండీ డీవీఎల్ డాక్టర్ యూవీ శ్రీఅఖిల రెడ్డి, ఎంఎస్ఈఎన్‌టీ డా.శుష్మ, మేనేజ్‌మెంట్ సభ్యులు పిన్న ప్రదీప్, పిన్న ప్రశాంత్, గుండ అజయ్, సిబ్బంది పాల్గొన్నారు.

కుక్కల దాడిలో పలువురికి గాయాలు

మంచిర్యాల ఏసీసీ, మే 31 : మంచిర్యాల జిల్లాలో శుక్రవారం పలువురిపై వీధి కుక్కలు దాడిచేసి గాయపర్చాయి. తెలిసిన వివరాల ప్రకారం.. మందమర్రి మండలం మేడారం గ్రామానికి చెందిన అడెళ్లి నగేశ్‌పై కుక్క దాడి చేసింది. తన ఎడమ చేతి బొటనవేలు పూర్తిగా తెగిపోయింది. స్థానికులు వెంటనే దవాఖానకు తరలించారు. అలాగే మంచిర్యాల జిల్లా కేంద్రం చున్నంబట్టి వాడకు చెందిన ఓ మహిళ, ఇద్దరు చిన్నారులపై వీధికుక్కలు దాడిచేశాయి. వారికి వైద్యం అందించి, ఇంటికి పంపించినట్లు మంచిర్యాల జిల్లా ప్రభుత్వ దవాఖాన సూపరిండెంటెండ్ డా.హరీశ్ చంద్రా రెడ్డి తెలిపారు. జిల్లాలో కుక్కల బెడద ఎక్కువవడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. గతంలో కూడా ఒకేరోజే 40 మందికిపైగా ప్రజలు కుక్కల దాడిలో గాయపడ్డారు. అందులో చిన్నారులు సైతం ఉన్నారు. సంబంధిత అధికారులు ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

కిడ్నీ సంబంధిత వ్యాధితో యువకుడు మృతి

డీ జీవన్(ఫైల్)

పెంచికల్ పేట్, మే 31 : మండలంలోని గుంట్లపేట్ గ్రామానికి చెందిన దాసరి జీవన్‌కుమార్ (25) కిడ్నీ సంబంధిత వ్యాధితో మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. చంద్రమౌళి-సువర్ణ దంపతుల కొడుకు దాసరి జీవన్‌కుమార్ ఏడేండ్లుగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ హాస్పటల్‌లో డయాలిసిస్ చేయించుకుంటున్నాడు. గత బుధవారం అక్కడే వైద్యులు కిడ్నీ మార్పిడి శాస్త్ర చికిత్స చేశారు. అయినా యువకుడి బీపీ తగ్గిపోయి హార్ట్‌పై ప్రభావం పడడంతో గురువారం రాత్రి ఒంటి గంట ప్రాంతంలో మృతి చెందాడు.

'బడిబాట' విజయవంతం చేయాలి

3 నుంచి 19వ తేదీ వరకు నిర్వహించే బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయా మండలాల కార్యదర్శులు, ప్రధానోపాధ్యాయులు, అధికారులకు ఎంపీడీవోలు, మండల ప్రత్యేకాధికారులు సూచించారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయాల్లో 'బడిబాట' నిర్వహణపై సన్నద్ధత సమావేశాలు నిర్వహించారు. రోజు వారీగా 'బడిబాట'లో చేయాల్సిన కార్యక్రమాలను క్షుణ్ణంగా వివరించారు. బడీడు పిల్లలను గుర్తించి, ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, ఉచిత యూనిఫామ్స్, మధ్యాహ్న భోజనం, డిజిటల్ ఎడ్యుకేషన్‌లో భాగంగా ఐఎఫ్‌పీ ప్యానెల్ ద్వారా విద్యా బోధన తదితర అంశాలను విద్యార్థుల తల్లిదండ్రులకు తెలిసేలా వివరించాలన్నారు.

- తాండూర్/లక్షెట్టిపేట/భీమారం/వేమనపల్లి/కన్నెపల్లి/దహెగాం/రెబ్బెన/జన్నారం, మే 31

భీమారం : ప్రధానోపాధ్యాయులకు బట్టలు అందజేస్తున్న ఎంపీడీవో రాధా రాథోడ్

- 3 నుంచి 19వ తేదీ వరకు కార్యక్రమం
- ఆయా మండలాల్లో సన్నద్ధత సమావేశాలు..

- తాండూర్ ఎంపీడీవో కార్యాలయంలో సీఐ కుమారస్వామి, ఎంఈవో వాసాల ప్రభాకర్, అధికారులతో కలిసి ఎంపీడీవో శ్రీనివాస్ సన్నద్ధత సమావేశం నిర్వహించారు. మండల నోడల్ అధికారి మల్లేశం, ఏపీఎం పోమ నాయక్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, పంచాయతీ కార్యదర్శులు, సీఆర్పీలు, తదితరులు పాల్గొన్నారు.
- లక్షెట్టిపేట ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ప్రధానోపాధ్యాయులతో మండల ప్రత్యేకాధికారి సరేఖ సమీక్షా సమావేశం నిర్వహించారు. మండల పంచాయతీ అధికారి ప్రసాద్, ఐకేపీ ఏపీఎం లక్ష్మి, ఏవో ప్రభాకర్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కాంప్లెక్స్ హెచ్ఎంలు, కార్యదర్శులు పాల్గొన్నారు.
- భీమారం ఎంపీడీవో కార్యాలయంలో జిల్లాలోనే మొదటి సారిగా యూనిఫామ్స్ కుట్టి అందించినందుకు ఏపీఎం త్రియంబకేశ్వర్, మహిళా సంఘాలను ఎంపీడీవో రాధా రాథోడ్ అభినందించారు. వాటిని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ సదానందం, నోడల్ అధికారి సురేశ్, సీసీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.
- వేమనపల్లి ఎంపీడీవో కార్యాలయంలో మండలాధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వీవోలతో ఎంపీవో శ్రీపతి రావు సమావేశం నిర్వహించారు. నోడల్ అధికారి శ్రీధర్‌రెడ్డి, ఏపీఎం ఉమారాణి, ఐసీడీఎస్ సూపర్ వైజర్ సువర్ణ, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ, సీఆర్పీ అశోక్, సీసీలు శివరాం, రాజారాం పాల్గొన్నారు.
- కన్నెపల్లి ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో గంగమోహన్, ఎంపీవో సప్దర్ అలీ, ఏపీఎం ప్ర కాశ్‌గౌడ్, ఏపీవో భాస్కర్, హెచ్ఎం కృష్ణమూర్తి, వీవో అధ్యక్షురాలు విమల, ఎంఎస్‌సీవో ప్రశాంత్, ఐసీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.
- దహెగాం ఎంపీడీవో కార్యాలయంలో ప్రధానోపాధ్యాయులు, ఎస్‌హెచ్‌జీ గ్రూపు లీడర్లు, అంగన్‌వాడీ టీచర్లతో యూడీసీ బంక నగేశ్ సమావేశం నిర్వహించారు. డీటీ లలిత, ఏపీఎం చంద్రశేఖర్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ అనసూర్య పాల్గొన్నారు.
- రెబ్బెన మండల విద్యా వనరుల కేంద్రంలో గౌతమి మండల సమాఖ్య, మండలస్థాయి అధికారులతో ఎంపీడీవో శంకరమ్మ, ఎంఈవో వెంకటేశ్వరస్వామి సమావేశం నిర్వహించారు. ఏపీఎం వెంకటరమణశర్మ, గౌతమి మండల సమాఖ్య అధ్యక్షురాలు వేమూర్ల అమృత, నంబాల హైస్కూల్ హెచ్ఎం పురుషోత్తం, వీవో అధ్యక్షులు, సీఆర్పీలు, హెచ్ఎంలున్నారు.
- జన్నారంలో ఎంపీడీవో కార్యాలయంలో సమావేశంలో తహసీల్దార్ రాజమనోహర్ రెడ్డి, ఎంపీడీవో శశికళ, ఎంఈవో విజయ్ కుమార్, ఏపీఎం, ఏపీవో, ఏఎస్ఐ, ప్రధానోపాధ్యాయులు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, ఐకేపీ సీసీలు పాల్గొన్నారు.
- కాసిపేట ఎంపీడీవో కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ఎంపీడీవో సత్యనారాయణ సింగ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంలో అధికారులు, ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని నోడల్ ఆఫీసర్ రాథోడ్ రమేశ్ సూచించారు. సమావేశంలో ఎంపీడీవో సత్యనారాయణ సింగ్, ఎంపీవో నాగరాజు, ఏపీఎం వెంకటేశ్వర్లు, సమాఖ్య అధికారులు, ఆయా శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సీఆర్పీలు పాల్గొన్నారు.
- దండేపల్లి ఎంపీడీవో కార్యాలయంలో ఐకేపీ సీఏలు, వీవోఏలు, జీపీ కార్యదర్శులతో తహసీల్దార్ సంధ్యారాణి సమావేశం ఏర్పాటు చేశారు. ఇక్కడ ఎంపీడీవో ప్రసాద్, ఎంపీవో శ్రీనివాస్, ఏపీఎం బ్రహ్మయ్య, కాంప్లెక్స్ హెచ్ఎం విజయలక్ష్మి, చిన నర్సయ్య, సీఆర్పీలు పాల్గొన్నారు.
- సిర్పూర్(టీ) ఆదర్శ మండల సమాఖ్య కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాస్ అధికారులతో కలిసి సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎంపీడీవో సత్యనారాయణ, ఎంపీవో కృష్ణమూర్తి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మ, సీఆర్పీ పవన్, ఆదర్శ మండల సమాఖ్య అధ్యక్షులు, వీవోఏలు, సభ్యులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు

రైతులకు నకిలీ విత్తనాలు, నాసిరకం ఎరువులు అమ్మితే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని ఫర్టిలైజర్ దుకాణ యజమానులను వ్యవసాయాధికారులు హెచ్చరించారు. శుక్రవారం ఆయా దుకాణాల్లో వ్యవసాయ అధికారులు, పోలీసులు సంయుక్తంగా ఆకస్మిక తనిఖీలు చేశారు. నిల్వ ఉన్న విత్తనాలు, ఎరువులు, విత్తనాల లైసెన్స్‌లు, స్టాక్ రిజిస్టర్లు, బిల్ పుస్తకాలు, ఇన్‌వాయిస్‌లను పరిశీలించారు. నకిలీ విత్తనాలు, నాసిరకం ఎరువుల విక్రయాన్ని అరికట్టడంలో భాగంగానే ఆకస్మిక తనిఖీలు చేసినట్లు వారు తెలిపారు. రైతులకు ఇచ్చే రసీదులపై పంట వివరాలు, లాట్ నంబర్, రైతు సంతకం, దుకాణా యజమాని సంతకం ఉండాలని సూచించారు. **- లక్షెట్టిపేట/తాండూర్/రెబ్బెన/బెజ్జూర్, మే 31**

తాండూర్‌లో ఫర్టిలైజర్ దుకాణంలో తనిఖీ చేస్తున్న ఏవో కిరణ్మయి, సీఐ కుమారస్వామి

- ఫర్టిలైజర్ దుకాణ యజమానులకు వ్యవసాయాధికారుల హెచ్చరికలు
- జిల్లాలోని షాపుల్లో విస్తృత తనిఖీలు

- లక్షెట్టిపేట పట్టణంలోని దుకాణాల్లో మండల వ్యవసాయ శాఖ అధికారి ప్రభాకర్‌రెడ్డి తనిఖీలు చేపట్టారు. రైతులను మోసం చేస్తే దుకాణాలు సీజ్ చేయడంతో పాటు లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరించారు. ఏవో వెంట ఏఈవోలు ప్రసన్న, గోవర్ధన్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.
- తాండూర్ మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ దుకాణాల్లో మండల వ్యవసాయాధికారి గాదర్ల కిరణ్మయి, సీఐ కే కుమారస్వామి ఆకస్మికంగా తనిఖీలు చేశారు. విత్తనాల లైసన్స్, స్టాక్ రిజిస్టర్, బిల్ పుస్తకాలు, ఇన్‌వాయిస్‌లను పరిశీలించారు. ఈ తనిఖీల్లో ఏఈవో శంకర్ ఉన్నారు.
- రెబ్బెన మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ దుకాణాలను తహసీల్దార్ జ్యోత్స్న, ఎస్ఐ చంద్రశేఖర్, ఏవో మంజుల ఆధ్వర్యంలో ఆకస్మికంగా తనిఖీ చేసినట్లు వ్యవసాయాధికారి మంజుల తెలిపారు. రికార్డులు, విత్తనాల నిల్వలు, గోడౌన్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ప్రేం, ఏఈవో రాకేశ్, దుకాణాల యజమానులు ఉన్నారు.
- బెజ్జూర్ మండల కేంద్రంలోని ఎరువులు, విత్తనాల దుకాణాల్లో వ్యవసాయ, రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులు తనఖీలు చేశారు. ఏడీఏ రాజులు నాయుడు విత్తనాలు, ఎరువులకు సంబందించిన రికార్డులను పరిశీలించారు. రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలని సూచించారు. ఆయన వెంట తహసీల్దార్ భౌమేశ్వర్, ఏఈవో రవి తేజ, ఆనంద్‌లు తదితరులున్నారు.

పొగాకు అనర్థాలపై అవగాహన

మందమర్రి, మే 31 : పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మందమర్రి మున్సిపాలిటీ పరిధి పాతబస్టాండ్ ఏరియాలోని వైద్య ఆరోగ్య కేంద్రం, దీపక్‌నగర్‌లోని అర్బన్ హెల్త్ సెంటర్‌లో శుక్రవారం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మండల వైద్యాధికారి రమేశ్ ప్రజలకు ధూమ పానం, పొగాకు వినియోగం వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. అలాగే యాపల్ ఏరియా, అంగడిబజార్, దీపక్‌నగర్ కాలనీల్లో సిబ్బంది కరపత్రాలు పంపిణీ చేశారు. హెల్త్ వెల్‌నెస్ సెంటర్‌లో ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భవాని, ఎంఎల్‌హెచ్‌పీ ప్రీతి, సీహెచ్‌వో గంగాధర్, స్టాఫ్ నర్సు రేవతి, ఏఎన్ఎంలు శ్రవంతి, మంజుశ్రీ, డేటా ఆపరేటర్ ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సేవచేయడంలో ఎంతో సంతృప్తి

మంచిర్యాలటౌన్, మే 31: ప్రజలకు సేవ చేయడంలో ఎంతో సంతృప్తి ఉంటుందని మంచిర్యాల మహిళా తరంగిణి (మమత) అధ్యక్షురాలు రాచకొండ మంజుల అన్నారు. పట్టణంలోని బెల్లంపల్లి చౌరస్తాలో 45 రోజులుగా నడిపిస్తున్న చలివేంద్రం సేవలను శుక్రవారం నిలిపివేశారు. మంచినీటితో పాటు మజ్జిగ, పెరుగన్నం అందించామని పేర్కొన్నారు. సహకరించిన నాయకులు, అధికారులు, మమత సభ్యులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మమత కార్యదర్శి ఇరుకుల్ల లత, సభ్యులు భారతి, జ్యోతి, భాగ్యలక్ష్మి, జ్యోత్స్న చంద్రదత్ తదితరులు పాల్గొన్నారు.

నేడు సామగ్రి వేలం

లక్షెట్టిపేట, మే 31 : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల పాత భవన సామగ్రికి నేడు కళాశాల ఆవరణలో వేలం వేస్తున్నట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శైలజ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాల కొత్త భవన నిర్మాణం సందర్భంగా పాత భవనం కూల్చి వేసినట్లు, అందుకు సంబంధించిన తలుపులు, కిటికీలు, బెంచీలకు వేలం వేయనున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 11గంటలకు ప్రారంభమవుతుందని, పాల్గొనేవారు ముందుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పేరున రూ.30 వేల డీడీ అందజేయాలని తెలిపారు.

అసోసియేషన్ ఏర్పాటు

తాండూర్, మే 31 : మెడికల్ అండ్ జనరల్ స్టోర్ అసోసియేషన్ తాండూర్ మండల నూతన కమిటీని మండలంలోని అన్ని షాపుల యజమానులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జగన్మోహన్ చారి, ఉపాధ్యక్షుడిగా బోగె శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా కేశెట్టి సంతోష్, ట్రెజరర్‌గా తాటిపాముల రామ్‌ప్రసాద్, గౌరవాధక్షుడిగా తాటిపోముల సాంభమూర్తి, గౌరవ సలహాదారుడిగా పెద్దబోయిన శంకర్, కార్యవర్గ సభ్యులుగా చిలుముల శ్రీధర్, బొంతల తిరుపతి, ఆత్రం సంతోష్, కొలకాని శ్రీనివాస్, పెద్ది జగదీశ్, టింకు, నేరెళ్ల కుమార్, చందనాల అనిల్‌కుమార్, జుమ్మిడి సురేందర్, ఇందూరి రాజశేఖర్, వెంకటస్వామి, శేఖర్ ఎన్నికయ్యారు.

ఉద్యమకారులను గౌరవించాలి

కాగజ్‌నగర్, మే 31 : రాష్ట్ర సాధన ఉద్యమకారులను గౌరవించుకోవాలని, 1969 తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మార్త సత్యనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉద్యమకారుల త్యాగాలు, బలిదానాల ఫలితమే నేడు రాష్ట్రాన్ని సాధించుకున్నట్లు తెలిపారు. ఉద్యమకారుల సేవలను మరువకూడదని, ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని, ఉద్యమకారులను సన్మానించుకోవాలని పిలుపునిచ్చారు.

వరకట్న వేధింపులకు వివాహిత ఆత్మహత్య

విజయలక్ష్మి(ఫైల్)

మందమర్రి, మే 31 : వరకట్న వేధింపులు తాళలేక మందమర్రి పట్టణంలోని ఒకటో జోన్ కాలనీకి చెందిన మర్రి విజయలక్ష్మి అలియాస్ ప్రణవి (23) శుక్రవారం ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. తండ్రి అరకాల రాజయ్య తెలిపిన వివరాల ప్రకారం.. హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొప్పూరుకు చెందిన విజయలక్ష్మికి, స్థానిక ఒకటో జోన్‌కు చెందిన మర్రి గౌతమ్‌తో 2020, ఆగస్టు 5న పెండ్లి జరిగింది. వీరికి రెండేండ్ల కొడుకు రూపేశ్ చంద్ర ఉన్నాడు. వివాహ సమయంలో కట్నం కింద రూ.25 లక్షలతో పాటు 20 తులాల బంగారు ఆభరణాలను లాంచనంగా ఇచ్చారు. కొంత కాలం తర్వాత గౌతమ్ అదనపు కట్నం కావాలని విజయలక్ష్మిని వేధింపులకు గురిచేశాడు. భరించలేక విజయలక్ష్మి తల్లిదండ్రులు అప్పుడప్పుడూ కొంత నగదును ముట్టజెప్పారు. గౌతమ్ మళ్లీ అదనపు కట్నం కావాలని వేధించడం మొదలుపెట్టాడు. దీంతో తల్లిదండ్రులు విజయలక్ష్మిని పుట్టింటికి తీసుకెళ్లారు. ముల్కనూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో గౌతమ్ పెద్ద మనుషులను తీసుకువచ్చి, మంచిగా చూసుకుంటానని ఒప్పందం చేసుకొని విజయలక్ష్మిని వెంట తీసుకొచ్చాడు. అయినా తీరు మారలేదు. ఇటీవల విజయలక్ష్మి తల్లిదండ్రులకు గౌతమ్ ఫోన్‌చేసి, తనకు ఆరోగ్యం బాగా లేదని రూ.50 వేలు కావాలని అడుగగా, ఇస్తామని కూడా చెప్పారు. ఇదే క్రమంలో గురువారం రాత్రి ఇంట్లోని లోపలి గదిలో విజయలక్ష్మి పడుకోగా, గౌతమ్ తన కొడుకు రూపేశ్ చంద్రతో కలిసి ముందు గదిలో పడుకున్నాడు. శుక్రవారం తెల్లవారుజామున గదిలోపల గడియపెట్టి ఉంది. కిటికీలో నుంచి చూడగా, విజయలక్ష్మి ఉరేసుకొని కనిపించింది. వెంటనే తలుపులు పగులగొట్టి, చూడగా అప్పటికే మృతి చెందింది. విషయాన్ని వెంటనే పోలీసులకు తెలియజేయగా, సంఘటనా స్థలానికి చేరుకొని గౌతమ్‌తో పాటు, అతని కుటుంబ సభ్యులను అదుపులోకి తీసుకున్నారు. విజయలక్ష్మి తల్లిదండ్రులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న మందమర్రి సీఐ శశీధర్ రెడ్డి, బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, తహసీల్దార్ చంద్రశేఖర్ అక్కడికి వచ్చి పంచనామా నిర్వహించారు. కాగా, తమ బిడ్డను అత్తింటి వారే అదనపు కట్నం కోసం కడతేర్చారని అనుమానం వ్యక్తం చేస్తూ, విజయలక్ష్మి తండ్రి రాజయ్య పోలీసులకు ఫిర్యాదు చేశాడు. గౌతమ్‌తో పాటు వారి కుటుంబ సభ్యులపై చర్యలు తీసుకోవాలని, లేకపోతే మృతదేహాన్ని తీసుకెళ్లేది లేదని భీష్మించారు. వివాహ సమయంలో తాము ఇచ్చిన కట్నానికి రెట్టింపు చెల్లించాలని, విజయలక్ష్మి కొడుకు రూపేశ్‌చంద్రకు గౌతమ్‌కు వారసత్వంగా వచ్చే ఆస్తిలో వాటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అందుకు గౌతమ్ కుటుంబ సభ్యులు పెద్దల సమక్షంలో ఒప్పందం చేసుకున్నారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం విజయలక్ష్మి మృత దేహాన్ని మంచిర్యాల ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

యువకుడి ఆత్మహత్య

చెన్నూర్ రూరల్, మే 31 : చెన్నూర్ మండలం సుందరశాల గ్రామానికి చెందిన ముంజం శ్రీకాంత్ పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఏఎస్ఐ మాజీద్ తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీకాంత్‌కు ఇద్దరు అన్నలు, అక్క ఉన్నారు. తండ్రి చంద్రయ్యకు మతిస్థిమిత్తం లేదు. శ్రీకాంత్ తరుచూ మద్యం తాగేవాడు. ఇలా ఎప్పుడూ తాగితే పెండ్లి ఎలా అవుతుందని తల్లి బానక్క మందలించింది. దీంతో మనస్తాపం చెందిన శ్రీకాంత్, గురువారం రాత్రి పురుగుల మందు తాగి ఇంటికి వచ్చి తల్లికి చెప్పాడు. వెంటనే 108 ద్వార చెన్నూర్ ప్రభుత్వ దావఖానకు తరలించారు. మెరుగైన వైద్యం కోసం మంచిర్యాలకు తరలిస్తుండగా, మార్గమధ్యంలో మృతి చెందాడు. తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-327724-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

ఘనంగా చిన్నయ్య జన్మదిన వేడుకలు

దేవాపూర్‌లో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కాసిపేట, మే 31 : కాసిపేట మండల కేంద్రంలో జడ్పీటీసీ పల్లె చంద్రయ్య ఆధ్వర్యంలో బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా అంబేద్కర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కొండబత్తుల రాంచందర్, మాజీ సర్పంచ్ ఆడెబాదు, ఉప సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు బోయిని తిరుపతి యాదవ్, రాంటెంకి వాస్‌దేవ్, లంక లక్ష్మణ్, అక్కెపల్లి బుగ్గ రాజు, మల్లేశ్, పెంద్రం హన్మంతు, కరీం తదితరులు పాల్గొన్నారు. అలాగే దేవాపూర్‌లో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బొల్లు రమణారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు వేడుకలను నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మచ్చ అశోక్, కైలాస్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. అలాగే ధర్మారావుపేటలో బీఆర్ఎస్ నాయకురాలు ఏనుగు మంజులారెడ్డి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అజ్మీరా తిరుపతి, నాయకులు బాసవేణి కొమురయ్య, శ్యాం సుందర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రైతులను మోసం చేస్తున్న ప్రభుత్వం

మాట్లాడుతున్న రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రవి

చెన్నూర్, మే 31 : రాష్ట్ర ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు విషయంలో రైతులను అన్ని రకాలా మోసం చేస్తున్నదని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు సంకే రవి ఆరోపించారు. చెన్నూర్ పట్టణంలోని తాపీమేస్త్రీల సంఘం భవనంలో శుక్రవారం రైతు సంఘం ఏరియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వరి ధాన్యం కొనుగోళ్లలో రైతుల నుంచి కటింగ్ పేరుతో క్వింటాలుకు ఎనిమిది నుంచి పది కిలోలల వరకు కోత విధిస్తున్నారని మండిపడ్డారు. రైస్ మిల్లుల వద్ద అన్‌లోడ్ చేసే సమయంలో మిల్లర్లు, అధికారులు కుమ్మక్కై రైతులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటి వరకు రైతుల నుంచి కట్ చేసిన ధాన్యం డబ్బును వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే జూన్ 7న చెన్నూర్ ఏరియా రైతు సదస్సు నిర్వహించనున్నట్టు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు కుందారం చంద్రన్న, బొడంకి చందు, సీడం కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపట్టాలి

వేమనపల్లి, మే 31 : గ్రామాల్లో ప్రతి రోజూ పారిశుధ్య పనులను ముమ్మరంగా చేపట్టాలని మంచిర్యాల డీపీవో వెంకటేశ్వర్‌రావు సూచించారు. నీల్వాయి, కేతనపల్లి గ్రామాల్లో శుక్రవారం ఆయన పర్యటించారు. పల్లె ప్రకృతి వనం, నర్సరీ, సెగ్రిగేషన్ షెడ్, పారిశుధ్య పనులను పరిశీలించారు. గ్రామాల్లో సేకరించిన చెత్తను సెగ్రిగేషన్ షెడ్‌కు తరలించి, కంపోస్టు ఎరువులను తయారు చేయాలన్నారు. కంపోస్టు పిట్‌లో వానపాములు బతికి ఉండేలా చూడాలని సూచించారు. ప్రకృతి వనాల్లో మొక్కలను సంరక్షించాలని, రోజూ నీరు పోయాలని సూచించారు. నర్సరీల్లో మొక్కలను హరితహారానికి సిద్ధం చేయాలన్నారు.

నీల్వాయిలో పల్లె ప్రకృతి వనాన్ని పరిశీలిస్తున్న డీపీవో వెంకటేశ్వర్‌రావు

ఎంపీవో శ్రీపతి బాపురావు, పంచాయతీ కార్యదర్శులు అశోక్, జాఫర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

అందరికీ బీమా అవసరం

- జిల్లా తపాలా కార్యాలయ సబ్ డివిజన్ ఏఎస్పీ రామారావు



చెక్కును అందిస్తున్న ఏఎస్పీ రామారావు

చెన్నూర్ రూరల్, మే 31 : ప్రతి ఒక్కరికీ బీమా అవసరమని జిల్లా తపాలా కార్యాలయం